LAKSHMI GANPATHI - VANGALA KUMAR SWAMY
GK MEDIA

తాజా సినిమా
తెలుగు సినిమా నేస్తం

ఎడిటర్ & పబ్లిషర్ : వంగాల కుమారస్వామి | 9963444643 | www. tazacinema.in | e-mail:tazacinema22@gmail.com | శనివారం, 28.02.2026

సంచలనం సృష్టిస్తోన్న 'ఉస్తాద్ భగత్ సింగ్' పోస్టర్

పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా కల్ట్ కెప్టెన్ హరీశ్ శంకర్ దర్శకత్వంలో రూపొందుతోన్న 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రంపై అంచనాలు భారీ స్థాయిలో ఉన్నాయి. ఇప్పుడు ఆ అంచనాలను మరో స్థాయికి తీసుకెళ్లేలా కొత్త పోస్టర్ విడుదలైంది. పవన్ కళ్యాణ్ హ్యాట్ ధరించి స్టైలిష్‌గా కనిపిస్తున్న పోస్టర్, సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తోంది. విడుదలైన తక్షణమే పోస్టర్ వైరల్‌గా మారింది. అభిమానులు, సినీ ప్రియులు పవన్ కళ్యాణ్ అద్భుతమైన లుక్ కి ఫిదా అవుతున్నారు. ఈ భారీ స్పందన మరోసారి ఈ చిత్రంపై ఉన్న అపారమైన క్రేజ్‌ను నిరూపించింది. ప్రారంభం నుంచే 'ఉస్తాద్ భగత్ సింగ్' నుంచి విడుదలైన ప్రతి కంటెంట్‌కు అద్భుతమైన స్పందన లభిస్తోంది. ప్రచార చిత్రాలు సంచలనంగా మారి, అన్ని సామాజిక మాధ్యమాల్లో ట్రెండ్ అవుతూ భారీ బజ్ సృష్టించాయి. 'దేఖ్ లేంగే సాలా', 'ఆరా ఆఫ్ ఉస్తాద్' పాటలు చార్ట్‌బస్టర్‌లుగా నిలిచాయి. పవన్ కళ్యాణ్ స్టైల్, స్క్రీన్ ప్రెజెన్స్‌కు విశేష ప్రశంసలు లభిస్తున్నాయి. ప్రతి పాట పవర్ స్టార్ ఆరాను మరింతగా ఆవిష్కరిస్తూ, అభిమానులను ఆకట్టుకుంటుంది. అన్ని వర్గాల నుంచి వెల్లువెత్తుతున్న ప్రేమాభిమానాలతో చిత్ర బృందం ఆనందం వ్యక్తం చేస్తోంది. తాజా పోస్టర్ అందరినీ విశేషంగా ఆకట్టుకొని, అంచనాలను తారాస్థాయికి తీసుకెళ్లింది. ఈ ఉత్సాహాన్ని మరింత పెంచుతూ, త్వరలోనే చిత్రానికి సంబంధించిన పవర్‌ప్యాక్డ్ 40 సెకన్ల గ్లింప్స్‌ను విడుదల చేయడానికి నిర్మాతలు సిద్ధమవుతున్నారు. ఈ ప్రత్యేక వీడియో ద్వారా చిత్రంలోని స్థాయి, తీవ్రత, మాస్ ఎలిమెంట్స్‌ను ప్రేక్షకులకు చూపించనున్నారు. ఈ గ్లింప్స్ అభిమానులకు అసలు సిసలైన మాస్ విందుని అందించనుంది.

'డెకాయిట్' నుంచి 'రుబరూ' రిలీజ్

బ్యాక్ టు బ్యాక్ పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్లతో మోస్ట్ బ్యాంకబుల్ స్టార్ గా గుర్తింపు తెచ్చుకున్న అడివి శేష్ ఇప్పుడు పూర్తిగా కొత్త అవతార్ లో డెకాయిట్ 'తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ చిత్రంలో శేష్ తొలిసారిగా మాస్, రగ్గడ్ పాత్రలో కనిపించనున్నారు. ముఖ్యంగా మదన పల్లె స్లాంగ్‌లో డైలాగులు చెప్పడం సినిమా పై ఆసక్తిని మరింత పెంచుతోంది. ఈ చిత్రంలో హీరోయిన్‌గా మృణాల్ ఠాకూర్ నటిస్తున్నారు. షానియల్ డియో ఈ సినిమాతో దర్శకుడిగా అరంగేట్రం చేస్తున్నారు. తాజాగా విడుదలైన "రుబారూ" పాట ప్రేమ, బాధల కలయికగా అందరినీ హత్తుకుంటోంది. సంగీత దర్శకుడు భీమ్స్ అందించిన స్వరాలు రస్టిక్ టచ్‌తో మెలోడీని మరింత ఎలివేట్ చేసింది. ఆయనతో పాటు చిన్మయి వాయిస్ ఈ పాటకు ప్రాణం పోసింది. భాస్కర్ భట్ల రవికుమార్ రాసిన సాహిత్యం ఒక యువకుడి ప్రేమను, ఆ ప్రేమ తర్వాత జరిగిన ద్రోహంతో అతని జీవితంలో వచ్చిన మార్పును అద్భుతంగా చూపిస్తోంది. శేష్ - మృణాల్ జంట మధ్య ఉన్న సహజమైన కెమిస్ట్రీ ఈ పాటకు ఎమోషనల్ పవర్. వారి ప్రేమలోని మాధుర్యం, తరువాత జరిగే ద్రోహం వల్ల కలిగే బాధ ఇవన్నీ "రుబారూ"లో స్పష్టంగా కనిపిస్తాయి. ఈ పాట సినిమా కథలో ఒక కీలక మలుపు కాబోతోంది. సుప్రియా యార్లగడ్డ నిర్మిస్తున్న ఈ చిత్రానికి సునీల్ నారంగ్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పిస్తోంది. సినిమాటోగ్రఫీని ధనుష్ నిర్వహిస్తుండగా, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌ను జ్ఞాని అందిస్తున్నారు.

'స్పిరిట్' పవర్ ఫుల్ రోల్ లో వివేక్ ఒబెరాయ్

రెబల్ స్టార్ ప్రభాస్, సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా పాన్-వరల్డ్ ప్రాజెక్ట్ 'స్పిరిట్' లో మరో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ చేరింది. ఈ చిత్రంలో పవర్ ఫుల్ పాత్రతో కనిపించబోతున్నారు వివేక్ ఒబెరాయ్. మేకర్స్ విడుదల చేసిన ఫస్ట్ లుక్‌లో ఒబెరాయ్ కమాండింగ్ స్క్రీన్ ప్రెజెన్స్‌తో, ఇంటెన్స్ గా కనిపిస్తూ హైస్టేక్స్ యూనివర్స్‌లో తన పాత్ర ఎంత ప్రభావవంతంగా ఉండబోతోందో చూపించారు. విభిన్న పాత్రలతో తనదైన ముద్ర వేసుకున్న ఆయన రాకతో కథలో కొత్త డైనమిక్ చేరింది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ లో ఐశ్వర్య దేశాయ్ ను పరిచయం చేశారు మేకర్స్. ఆమె పాత్ర కథలో చాలా కీలకంగా ఉండబోతుంది. యానిమల్ సంచలన విజయం తర్వాత నిర్మాత భూషణ్ కుమార్, దర్శకుడు సందీప్ రెడ్డి వంగా మరోసారి బోల్డ్ క్రియేటివ్ విజన్‌తో "స్పిరిట్"ను రూపొందిస్తున్నారు. ప్రభాస్ కు జోడిగా తృప్తి డిమ్రి కనిపించనున్నారు. భారీ స్థాయిలో, అద్భుతమైన ఎమోషన్స్ తో ఈ చిత్రం ప్రేక్షకులకు ఓ ఇంటెన్స్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ని అందించబోతోంది. 8 భాషల్లో విడుదల కానున్న ఈ పాన్-వరల్డ్ ఎంటర్‌టైనర్, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులను సమానంగా ఆకట్టుకునేలా రూపొందిస్తున్నారు.

"రుక్మిణి" టీజర్ లాంచ్

నిరంజన్, గ్రీష్మ నేత్రికా , ప్రియ జస్పర్, దీప్తి శ్రీరంగం హీరో హీరోయిన్స్ గా జి సినిమా బ్యానర్ పై నేలబల్లి సుబ్రహ్మణ్యం రెడ్డి, కట్టా గంగాధర రావు నిర్మిస్తున్న సినిమా "రుక్మిణి". ఈ చిత్రానికి శ్రీమతి నేలబల్లి కుమారి సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు. సరికొత్త హారర్ కామెడీ కథతో దర్శకుడు సింహాచలం గుడుపూరి ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ రోజు రాకింగ్ స్టార్ మంచు మనోజ్ చేతుల మీదుగా "రుక్మిణి" మూవీ టీజర్ విడుదల చేశారు. అనంతరం రాకింగ్ స్టార్ మంచు మనోజ్ మాట్లాడుతూ రుక్మిణి సినిమా టీజర్ అద్భుతంగా ఉంది. ఈ సినిమాతో నిరంజన్ హీరోగా పరిచయం అవుతున్నాడు. ఈ సినిమా అతనికి మంచి సక్సెస్ ఇవ్వాలి. టీజర్ చూస్తుంటే డైరెక్షన్, డీవోపీ వర్క్, మ్యూజిక్ అన్నీ చాలా బాగున్నట్లు తెలుస్తోంది. "రుక్మిణి" సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటూ టీమ్ అందరికీ నా బెస్ట్ విశెస్ అందిస్తున్నా అన్నారు. నిర్మాత కట్టా గంగాధర్ రావు మాట్లాడుతూ మా రుక్మిణి మూవీ టీజర్ ను మంచు మనోజ్ గారు రిలీజ్ చేయడం సంతోషంగా ఉంది. మోహన్ బాబుగారి సినిమాలకు అప్రెంటిస్ గా వర్క్ చేయడంతో నా కెరీర్ మొదలైంది. ఈ మూవీ కథను దర్శకుడు సింహాచలం చాలా బాగా చెప్పారు. అంతే బాగా రూపొందిస్తున్నారు. మా మూవీకి డీవోపీ వర్క్, అలాగే మ్యూజిక్ చాలా బాగుంటాయి. బీజీఎం మిమ్మల్ని ఆకట్టుకుంటుంది. నిరంజన్, గ్రీష్మ నేత్రిక, ప్రియ జాస్పర్, విఖ్యాత్, జయంత్..ఇలా ప్రతి ఒక్కరూ మిమ్మల్ని మెప్పిస్తారు. త్వరలోనే రుక్మిణి సినిమాను మీ ముందుకు తీసుకొస్తాం అన్నారు. డైరెక్టర్ సింహాచలం గుడుపూరి మాట్లాడుతూ కొత్త వారిని ఎంకరేజ్ చేయడంలో మంచు మనోజ్ గారు ఎప్పుడూ ముందుంటారు. మా మూవీ టీజర్ రిలీజ్ చేసి సపోర్ట్ చేసినందుకు ఆయనకు మా టీమ్ అందరి తరుపున థ్యాంక్స్ చెబుతున్నాం. ఈ సినిమాతో హీరోగా నిరంజన్ కు మంచి పేరొస్తుంది. మా మూవీ ఇంత బాగా వచ్చిందంటే కారణం మా ప్రొడ్యూసర్స్. వారు ఎంతో ప్యాషనేట్ గా సినిమాను రాజీ పడకుండా నిర్మించారు. త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ తో మీ ముందుకు వస్తాం అన్నారు.

మార్చి 1న 'రాకాస' టీజర్ విడుదల

ప్రముఖ నటి, నిర్మాత నిహారిక కొణిదెల 2024లో విడుదలైన 'కమిటీ కుర్రోళ్లు' చిత్రంతో తిరుగులేని విజయాన్ని సొంతం చేసుకుని తెలుగు చిత్రపరిశ్రమలో సక్సెస్‌ఫుల్ ప్రొడ్యూసర్‌గా తన మార్క్‌ను క్రియేట్ చేశారు. ఇక ఇప్పుడు జీ స్టూడియోస్ సమర్పణలో.. నిహారిక తన పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మాతగా ఉమేష్ కుమార్ బన్సాల్‌తో కలిసి 'రాకాస' మూవీని నిర్మించారు. మానస శర్మ తెరకెక్కించిన ఈ చిత్రంలో సంగీత్ శోభన్, నయన్ సారిక జంటగా నటించారు. ఈ సినిమాను ఏప్రిల్ 3న రిలీజ్ చేయబోతోన్నారు. 'రాకాస' నుంచి ఇప్పటి వరకు వచ్చిన కంటెంట్, ప్రమోషన్స్ చేస్తున్న తీరు ఆడియెన్స్‌లో క్యూరియాసిటీని పెంచిన సంగతి తెలిసిందే. 'రాకాస' గ్లింప్స్‌కి అయితే నెక్స్ట్ లెవెల్లో రెస్పాన్స్ వచ్చింది. సంగీత్ శోభన్ కామెడీ టైమింగ్, అనుదీప్ దేవ్ ఆర్ఆర్, రాజు ఎదురోలు విజువల్స్‌తో చేసిన మ్యాజిక్ అందరినీ ఆకట్టుకుంది. ఇక ఓవర్సీస్ రిలీజ్ కోసం టీం చేసిన ప్రమోషన్స్ ఎంతగానో వైరల్ అయ్యాయి. ఓవర్సీస్‌లో ఈ మూవీని అథర్వణ భద్రకాళి పిక్చర్స్ గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతోన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన అప్డేట్‌ను వదిలారు. మార్చి 1న టీజర్‌ను రిలీజ్ చేయబోతోన్నట్టుగా ప్రకటించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఓ పోస్టర్‌ను కూడా వదిలారు. ఈ పోస్టర్‌ను చూస్తుంటే కథ ఎలా ఉండబోతోంది? సినిమా బ్యాక్ డ్రాప్ ఏంటి? అన్నది అర్థమైపోతోంది. పోస్టర్‌లో సంగీత్ శోభన్‌ను చూపించిన తీరు, ఓ వైపు పంట పొలాలు, పచ్చటి పైరుతో ప్రశాంతమైన వాతావరణం, మరో వైపు మంటలు, ఏం జరుగుతోందో తెలియని గందరగోళంలో ఉన్న మనుషుల్ని చూపించారు. ఇలా పోస్టర్‌లోనే సినిమాలో ఉండే పలు లేయర్లను టచ్ చేశారు. ఇక ఈ టీజర్ వచ్చిన తరువాత సినిమాపై ఇంకా ఏ రేంజ్‌లో అంచనాలు పెరుగుతాయో చూడాలి. ఈ చిత్రానికి అనుదీప్ దేవ్ సంగీతాన్ని అందించగా.. రాజు ఎదురోలు సినిమాటోగ్రఫర్‌గా పని చేశారు.

హోంబాలే ఫిల్మ్స్

ఓవర్సీస్ డిస్ట్రిబ్యూషన్‌లోకి అడుగుపెడుతున్న హోంబాలే ఫిల్మ్స్

కేజీఎఫ్ చాప్టర్ 1, కేజీఎఫ్ చాప్టర్ 2, కాంతార, కాంతార చాప్టర్ 1, సలార్, మహావతార్ నరసింహ వంటి ల్యాండ్‌మార్క్ బ్లాక్‌బస్టర్‌లతో భారతీయ సినిమాను రీడిఫైన్ చేసిన తర్వాత హోంబాలే ఫిల్మ్స్ ఓవర్సీస్ డిస్ట్రిబ్యూషన్‌లోకి అధికారికంగా ప్రవేశించినట్లు ప్రకటించింది. ఇది సంస్థ ప్రయాణంలో ఒక కీలక అధ్యాయం. భారతీయ సినిమాను ప్రపంచవ్యాప్తంగా మరింత విస్తృత ప్రేక్షకులకు చేరవేయాలనే స్పష్టమైన లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకుంది. భాషలు, సంస్కృతులను దాటి ప్రేక్షకుల హృదయాలను తాకే భారీ చిత్రాలను నిర్మించిన అనుభవంతో, ఇప్పుడు హోంబలే ఫిల్మ్స్ అంతర్జాతీయ స్థాయిలో డిస్ట్రిబ్యూషన్ నెట్ వర్క్‌ను నిర్మించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ప్రయత్నం హోంబలే ఫిల్మ్స్ నిర్మించిన సినిమాలకు మాత్రమే పరిమితం కాదని సంస్థ స్పష్టం చేసింది. భారతదేశంలోని ఇతర దర్శకులు, నిర్మాణ సంస్థలతో కలిసి పనిచేసి, విభిన్నమైన భారతీయ కథలను ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులకు చేరవేయాలని లక్ష్యంగా పెట్టుకుందిఓవర్సీస్ డిస్ట్రిబ్యూషన్‌లోకి అడుగుపెట్టడం ద్వారా, భారతీయ సినిమాకు గ్లోబల్ స్థాయిలో మరింత గుర్తింపు తీసుకురావాలనే తన విజన్ ను హోంబలే ఫిల్మ్స్ మరింత బలోపేతం చేస్తోంది. ప్రపంచంలోని ప్రతి మూలలో ఉన్న ప్రేక్షకులకు భారతీయ కథలను మరింత చేరువ చేయడమే ఈ కొత్త అడుగు వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం.

"తెలంగాణ సినీ ప్రస్థానం" పుస్తక పరిచయ సభ

డాక్టర్ పొన్నం రవిచంద్ర రచించిన "తెలంగాణ సినీ ప్రస్థానం" పుస్తక పరిచయ సభ ఈ రోజు శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ ఫిలింనగర్ క ల్చరల్ సెంటర్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నాగర్ కర్నూల్ అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ ఐఏఎస్ సభాధ్యక్షులుగా వ్యవహరించారు. ప్రముఖ రచయిత, రాజ్యసభ సభ్యులు కె.వి. విజయేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా, దర్శక నిర్మాత వేణు ఊడుగుల ఆత్మీయ అతిథిగా, ప్రముఖ సినీ జర్నలిస్ట్ ప్రభు, దర్శకులు అల్లాణి శ్రీధర్, సినీ పుస్తక రచయిత ఎస్ వీ రామారావు, రచయిత్రి అయినంపూడి శ్రీలక్ష్మి విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. "తెలంగాణ సినీ ప్రస్థానం" పుస్తకాన్ని ప్రముఖ రచయిత మామిడి హరికృష్ణకు అంకితమిచ్చారు. ఈ కార్యక్రమంలో స్తక రచయిత పొన్నం రవిచంద్ర మాట్లాడుతూ - మాది కరీంనగర్ జిల్లా. చిన్నప్పటి నుంచి పుస్తక పఠనం, సినిమాల మీద ఆసక్తి ఉండేది. మా సొంత బుక్ స్టాల్ కోసం అనేక సినిమా పత్రికలు తీసుకునేవాళ్లం. ఆ పత్రికల్లో సినిమా వార్తలు చదువుతూ, వాటి పేపర్ కటింగ్స్ భద్రపరిచాను. అప్పుడే పైడి జయరాజ్ గురించి తెలుసుకున్నాను. నేను సేకరించిన సినీ సమాచారంతో 80 ఏళ్ల తెలుగు సినీ ప్రస్థానం పుస్తకాన్ని ప్రచురించాను. ఆ పుస్తకానికి ఉమ్మడి ఏపీ ప్రభుత్వంలో నంది పురస్కారం దక్కింది. ఇప్పుడు తెలంగాణ సినీ ప్రస్థానం పుస్తకాన్ని తీసుకురావడం సంతోషంగా ఉంది. నాకు సినిమా జర్నలిజంలో గురువులా భావించే మామిడి హరికృష్ణకు ఈ పుస్తకాన్ని అంకితమిస్తున్నా. తెలంగాణ ప్రాంత సినిమా గురించి ఇప్పుడు మాట్లాడుకుంటున్నారు గానీ పైడి జయరాజ్ , ఆయనకు ముందు నుంచే చాలామంది తెలంగాణ ప్రాంత నటీనటులు, సాంకేతిక నిపుణులు సినిమా ఇండస్ట్రీలో ఎంతో ప్రతిభ చాటారు. ఇప్పుడు మన టాలీవుడ్ లో ఉన్న టాప్ డైరెక్టర్స్ లో కనీసం పది మంది తెలంగాణ వారు ఉండటం విశేషం. అన్నారు.

మర్దానీ 3'కి వెల్లువెత్తిన కలెక్షన్స్

యష్ రాజ్ ఫిల్మ్స్ నిర్మించిన 'మర్దానీ 3' బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని సాధించింది. మర్దానీ ఫ్రాంచైజీలో భాగంగా వచ్చిన ఈ మూడో పార్ట్ భారీ కలెక్షన్లను నమోదు చేసింది. మర్దానీ 3 ఇప్పటికే మర్దానీ ఫ్రాంచైజీలో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచింది. ఇది ఇండియన్ బాక్సాఫీస్ వద్ద 50 కోట్లు, ప్రపంచవ్యాప్తంగా 75 కోట్లు క్రాస్ చేసి ఓ మైలు రాయిగా రాణి ముఖర్జీ కెరీర్‌లో నిలిచిపోయింది. మేరకు రాణి ముఖర్జీ తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ .. ''మర్దానీ 3'ని ఇంత పెద్ద సక్సెస్ చేసిన ప్రేక్షకులకు థాంక్స్. నేను వారికి ఎప్పుడూ కృతజ్ఞురాలిని. 'ఆల్ఫా మేల్' పాత్రలతో తీసిన చిత్రాలు బాక్సాఫీస్ వద్ద సత్తా చాటుతున్న ఈ సమయంలో 'మర్దానీ 3' ఇలాంటి విజయాన్ని సాధించడం గర్వంగా ఉంది. ఇలాంటి సమయంలో ఈ విజయం ఇంకా ఫీమేల్ సెంట్రిక్ సినిమాలకు ఆదరణ ఉందనే శక్తివంతమైన విషయాన్ని రుజువు చేస్తుంది. చిత్ర పరిశ్రమ ఈ విషయాన్ని గమనించిందని, అందుకే ఇలాంటి మరిన్ని ఫీమేల్ సెంట్రిక్ సినిమాలు వస్తాయని నేను ఆశిస్తున్నాను. శివానీ శివాజీ రాయ్ పాత్రని దేనికీ ప్రతీకగా, ఫీమేల్ వెర్షన్‌గా రాయలేదు. ఆమె కేవలం నిజాయితీ, ధైర్యం కలిగిన ఒక రియల్ హీరో. ప్రేక్షకులు ఆమె కథను ఇంతటి స్థాయిలో స్వీకరించడం, ఒక స్త్రీ భావోద్వేగపరంగా మాత్రమే కాకుండా, వాణిజ్యపరంగా నడిపించే కథనాలకు ప్రజలు బ్రహ్మరథం పడతారని ఈ చిత్రం మరోసారి నిరూపించింది. ఈ మైలురాయి బాక్సాఫీస్ నంబర్ల కంటే చాలా పెద్దది. ఫీమేల్ సెంట్రిక్ కథలకు పెట్టుబడి పెట్టడం ప్రమాదం ఏమీ కాదని ఈ చిత్రం చాటి చెప్పింది.

'ఓ మాట అనుకుందామా!' ఫస్ట్ లుక్ పోస్టర్

మాస్టర్ కనిష్క్ మహాబలాహ్ సమర్పణలో శ్రీ శుభకర క్రియేషన్స్ బ్యానర్‌పై రూపుదిద్దుకుంటోన్న లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రం 'ఓ మాట అనుకుందామా!'. సుహాసిని , వినోద్ కుమార్, ఇంద్రజ కీ రోల్ ప్లే చేస్తున్నారు. శ్రీనివాస్ అనంతనేని, మోనికా మిశ్రా హీరోహీరోయిన్లు కాగా, శుభలేఖ సుధాకర్, కార్తికేయ దేవ్, అజిజ్ ఖాన్, అన్నపూర్ణమ్మ మిగతా పాత్రలు పోషిస్తున్నారు. భీమ్‌జీ కథ, దర్శకత్వం వహిస్తోన్న ఈ చిత్రానికి పెంటి నాగరాజు, పెంటి నీరజ్ సందీప్ నిర్మాతలు. తాజాగా ఈ చిత్ర ఫస్ట్ లుక్ పోస్టర్, టైటిల్ లుక్ గ్లింప్స్‌ని సుహాసిని మణిరత్నం, వినోద్ కుమార్ చేతుల మీదుగా మేకర్స్ విడుదల చేశారు. ఫస్ట్ లుక్ విడుదల అనంతరం సుహాసిని మణిరత్నం, వినోద్ కుమార్ మాట్లాడుతూ.. 'ఓ మాట అనుకుందామా!' సినిమాలో చాలా మంచి పాత్రలు పోషిస్తున్నామని, ఫస్ట్ లుక్, టైటిల్ గ్లింప్స్ చాలా బాగున్నాయని అన్నారు. ఈ సినిమా మంచి విజయం సాధించి, టీమ్ అందరికీ మంచి పేరు తీసుకురావాలని కోరారు. సందర్భగా దర్శకుడు భీమ్‌జీ మాట్లాడుతూ.. ముందుగా ఫస్ట్ లుక్ పోస్టర్, గ్లింప్స్ విడుదల చేసిన సీనియర్ నటీనటులు సుహాసిని మేడమ్‌కు, వినోద్ కుమార్ సార్‌కు ధన్యవాదాలు. ఈ సినిమాలో వారి పాత్రలు చాలా కీలకంగా ఉంటాయి. శ్రీనివాస్ అనంతనేని, మోనికా మిశ్రాల పాత్రలు అందరినీ కట్టిపడేస్తాయి. ఒక సరికొత్త ప్రేమకథని ప్రేక్షకులకు ముందుకు తీసుకురాబోతున్నాం. ఫ్యామిలీ అంతా కలిసి చూసేలా ఈ సినిమా ఉంటుంది. నిర్మాతలు ఎంతగానో సపోర్ట్ చేస్తున్నారు. త్వరలోనే మరిన్ని వివరాలను తెలియజేస్తామని అన్నారు. నిర్మాతలు పెంటి నాగరాజు, పెంటి నీరజ్ సందీప్ మాట్లాడుతూ.. భీమ్‌జీ అద్భుతమైన కథతో 'ఓ మాట అనుకుందామా!' చిత్రాన్ని రూపొందిస్తున్నారు. మాకు కథ ఎంతగానో నచ్చింది. ఇందులో సీనియర్ నటులెందరో నటిస్తున్నారు. ఫస్ట్ లుక్ విడుదల చేసిన సుహాసిని గారికి, వినోద్ కుమార్ గారికి మా టీమ్ తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. త్వరలోనే టీజర్‌తో వస్తాం. మా బ్యానర్ నుంచి ఒక మంచి చిత్రాన్ని ప్రేక్షకులకు ఇవ్వబోతున్నందుకు చాలా సంతోషంగా ఉన్నామని తెలిపారు.